నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 26 జులై 2024 పేజీలు 8

## వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గురువారం శాసనసభలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు సమాధానమి చ్చారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ టీడీపీ హయాంలో దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రద్దు చేసి జగన్‌రెడ్డి వారి పొట్టకొట్టారని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులకు అడుగడుగునా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని మంత్రి డోలా తెలియజేశారు.

# సర్టిఫికెట్ల కోసం పాట్లు

విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు.. ఒక వైపు వివిధ కోర్సులకు సంబంధించి కౌన్సెలింగ్, మరో వైపు జిల్లాలో తహసీల్దార్ల బదిలీలు.. ఫలితంగా ఇన్‌చార్జ్‌లుగా ఉన్న తహసీల్దార్లకు లాగిన్ లేకపోవడంతో విద్యార్థులకు అందాల్సిన సర్టిఫికెట్లు సకాలంలో అందక విద్యా సంస్థలలో చేరలేక నష్టపోతున్నారు.. సమస్యను పరిష్కరించాలని కార్యాలయాల చుట్టూ తిరిగినా తాము ఏమి చేయలేమని అధికారులు చేతులెత్తేస్తున్న పరిస్థితులు జిల్లా వ్యాప్తంగా నెలకొన్నాయి.

సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లాలోని విద్యార్థులకు సకాలంలో విద్యాసంస్థలలో చేరేందుకు కావాల్సిన సర్టిఫికెట్లు అందకపోవడంతో విద్యార్థులు విద్యా సంవత్సరాన్ని నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. విద్యా సంస్థలలో చేరేందుకు విద్యార్థులకు కావాల్సిన కుల, ఆదాయ, రెసిడెన్సీ సర్టిఫికెట్లు అవసరమవుతాయి. వీటికోసం విద్యార్థులు మీ సేవ, సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. కానీ నేటి వరకు విద్యార్థులకు కావాల్సిన సర్టిఫికెట్ల జారీలో తీవ్ర జాప్యం జరగడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలలో ప్రవేశాలు, కౌన్సిలింగ్‌ను ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగా ఇంజనీరింగ్,




మెడికల్, డిగ్రీ, పిజీ అడ్మీషన్లు ప్రారంభమయ్యాయి. ఈ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థుల అకడమిక్ సర్టిఫికెట్లతో పాటు స్థానిక ధృవీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంది. కానీ వాటి లభ్యత జరగడం లేదని విద్యార్థుల మిగతా 3లో

**జిల్లా వ్యాప్తంగా ఇబ్బందుల్లో విద్యార్థులు**

**తహసీల్దార్ల బదిలీతో జారీలో తీవ్ర జాప్యం**

**లాగిన్ లేక చేతులెత్తేసిన ఇన్‌చార్జ్ తహసీల్దార్లు**

**ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్లు జారీ చేయక నష్టపోయిన విద్యార్థులు**

**ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలలో ప్రారంభమైన అడ్మిషన్లు**

**ఉన్నతాధికారుల నుంచి మార్గదర్శకాలు లేవంటున్న పలువురు**

**సమస్య పరిష్కరించకుంటే విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం**



## తాగునీటి శాశ్వత పరిష్కారానికి చర్యలు

**జిల్లాలోని తాగునీటి చెరువులన్నీ నింపుతున్నాం**

**మురికి కాల్వల్లో పూడికతీత పనులు ముమ్మరం**

**100.8 ఎకరాల్లో చెరువు నిర్మాణానికి ప్రతిపాదనలు**

**బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి**

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణ ప్రజలందరికీ శుద్ధ జలాన్ని సరఫరా చేయాలని కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. బాపట్ల పట్టణంలోని పరిసర ప్రాంతాలలో కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, నూతన ఎస్ఎస్ ట్యాంక్ ప్రతిపాదిత స్థలం, శుద్ధ జల కేంద్రం, తాగునీటి సరఫరా విభాగం, మురుగునీటి కాలువలు, డంపింగ్ యార్డ్, పారిశుద్ధ్య కార్యక్రమాలు, సంజయ్‌గాంధీ కాలనీ, కలెక్టరేట్ లోని పోలీస్ కవాతు మైదానం, తదితర ప్రాంతాలలో కలెక్టర్ కలియ తిరిగారు. బాపట్ల ప్రజల తాగునీటి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ చెప్పారు. కొండుబొట్లపాలెం సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సామర్థ్యం 860 మిలియన్ లీటర్ల కాగా ప్రస్తుతం ఎనిమిది అడుగుల మేర బురద మేట వేసిందన్నారు. 100 ఎకరాలలో విస్తరించి ఉన్న ట్యాంకులో పూడికతీత పనులు చేపట్టాలంటే ప్రత్యామ్నాయంగా రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లేదన్నారు. సమీపంలోనే 100.8 ఎకరాల స్థలంలో చెరువు నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రైవేట్ స్థలం కొనుగోలు చేయడానికి రూ.14 లక్షలు అవసరమౌతాయని అంచనాలు వేశామన్నారు. పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదలవుతున్నందున జిల్లాలోని తాగునీటి చెరువులన్నీ నింపుతున్నామన్నారు. మరో నాలుగు రోజుల్లో ట్యాంక్ పూర్తిగా నిండుతుందన్నారు. పట్టణ ప్రజలకు మిగతా 3లో

## దేశంలో టాగోర్ సాంస్కృతిక సముదాయాల పథకం అమలుకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలో టాగోర్ సాంస్కృతిక సముదాయాల పథకం అమలుకు తీసుకుంటున్న చర్య లేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుత వాటి పనితీరు, కొత్త వాటి ఏర్పాటు, అథారిటీ నియామకం గురించి ప్రభుత్వ చర్యలపై ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎంపి మాగుంట అడిగిన ప్రశ్నకు అడిగిన ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ (స్వతంత్ర) సహాయక మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ వివరణ ఇచ్చారు. ఈ పథకం క్రింద సంగీతం, నృత్యం, నాటకం, సాహిత్యం, లలిత కళలు మొదలగు సాంస్కృతిక రంగాలలో ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచే లక్ష్యంతో ప్రవేశపెట్టబడిందన్నారు. దేశంలో ఈ పథకం క్రింద గత ఇదు సంవత్సరాలలో రాష్ట్రాల నుండి 26 టాగూర్ సాంస్ర్కృతిక సముదాయాల ఏర్పాటుకు వచ్చిన ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయని, అందులో ఆర్థిక సహాయం పొందినవి ఎనిమిది పని చేయుచున్నాయి. తిరుపతిలో దీని ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వచ్చిన ప్రతిపాదనలు సిఫార్సు మిగతా 3లో



## ఒంగోలు పాల డెయిరీకి పూర్వ వైభవం తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

3 లో...

## నేరాల నియంత్రణలో రాజీపడొద్దు

**పెండింగ్ కేసులకు సత్వరమే పరిష్కారం చూపాలి**

**గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలి**

**స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి**

**పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్**




దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పోలీస్ స్టేషన్లో లాకప్, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జి.డి రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను, వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలన్నిటిని పరిశీలించారు. పని చేయుచున్న సిబ్బంది వివరాలు, వారి విధి నిర్వహణ పని తీరు గురించి ఆరాతీశారు. ప్రతి స్టేషన్ ఆవరణను పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్ ఫైల్స్‌ను తనిఖీ నిర్వహించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, స్టేషన్ రికార్డ్స్ అన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. మహిళలు, పిల్లలు భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అలాగే నేరాలను అరికట్టేందుకు మిగతా 3లో

# నారుమడిలోని తెగుళ్లును రైతుల గుర్తించాలి: బాలాజీ గంగాధర్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రైతులు నారుమడిలో సెంటుకు 5 కిలోలు చొప్పున విత్తనాలను చల్లాలి అని మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్ అన్నారు. గురువారం మండలంలోని ఆరేపల్లి తూర్పు పాలెం గ్రామాలలోని నారుమల్లును పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా మూడుసార్లు దుక్కు దున్ని చదును చేసి విత్తనాలు చల్లా లి, నారుమడికి నీరు పెట్టడానికి, బయటకు తీయటా నికి వీలుగా కాలవలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. నారు మడిలో జింకు లోపాన్ని ఇతర తెగులను గుర్తించి వ్యవసాయ శాఖ వారి దృష్టికి తీసుకువచ్చి వారి సూచనలతో మందులు వాడాలి అని రైతులకు తెలి పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు భరోసా కల్పించాలి - మున్సిపల్ కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ ఆఫీస్ దగ్గర మున్సిపల్ కమిషనర్ ని కలిసి పట్టణ పరిధిలోని చదువుకొని ఖాళీగా ఉన్న దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి, షాపింగ్ కాంప్లెక్స్ లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని పట్టణ పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు అన్నిట్లో దివ్యాంగులకు ప్రత్యేకంగా రాంపులు,ట్రై సైకిల్, వీల్ సైజు ఏర్పాటు చేయాలని పట్టణ పరిధిలో చిరు వ్యాపారం చేసుకుంటున్న దివ్యాంగులకు గుర్తింపు కార్డులు ఇవ్వవలసినదిగా జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మున్సిపల్ కమిషనర్ ని కోరడమైనది వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి దివ్యాంగుల అవసరాలు ఏమున్న నా వంతు నేను చేస్తానని దివ్యాంగులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మౌలాలి, వీర్రాజు,భాష పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి చూపాలి - ఎంపీడీవో



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: పారిశుధ్యం పై పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల అభివృద్ధి అధికారి ఏ శ్రీనివాస్ మూర్తి అన్నారు. గురువారం మండలంలోని కావూరు గ్రామంలో పారిశుధ్యం వార్షికోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి ఆగస్టు 10వ తేదీ వరకు గ్రామ సర్పంచుల అధ్యక్షతన పారిశుధ్యం వార్షికోత్సవంలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలోని పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించే అధికారులు ఫోటోలు, వీడియోలు మండల పరిషత్ కార్యాలయానికి అందిం చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ చెల్లు జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి: డాక్టర్ ఉషా గ్రేస్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో హెచ్‌సి జిఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఇన్చార్జి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.జ్యోతి అధ్యక్షతన ఏర్పాటైన అవ గాహన కార్యక్రమంలో ఒంగోలు క్యాన్సర్ సెంటర్ లో పనిచేస్తున్న ఆంకాలజిస్ట్ డాక్టర్ ఉషా గ్రేస్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ క్యాన్సర్ అంటే కణాల అసామాన్యమైన పెరుగుదలతో ఇతర అంగాలను దాడి చేయడాన్ని క్యాన్సర్ అంటారని ఈ క్యాన్సర్‌లు పలు రకాలుగా ఉన్నాయని, వాటిలో బ్రెస్ట్ క్యాన్సర్ అంటే రొమ్ము క్యాన్సర్ ఒకటి అని, ఆడ వారిలో 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వారికి బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని, ఇంటిలో ఎవరికైనా తమ వారసులకు ఉన్నట్లయితే అటువంటి వారికి 5శాతం వరకు బ్రెస్ట్ క్యాన్సర్ సంక్ర మించే అవకాశాలు ఉన్నాయని, ఆహారపు అలవాట్లను బట్టి కూడా క్యాన్సర్ వస్తుందని, దీనిపైన అవగాహన చాలా అవసరం అనీ అన్నారు. అదే విధంగా గర్భాశయ క్యాన్సర్ అంటే గర్భాశయం లో ఏర్పడే క్యాన్సర్ కణితి అని, లక్షణాలు పొత్తికడుపు వెడల్పుగా ఉండటం, రక్తస్రావం క్రమం తప్పడం, ఆకలి లేకపోవడం. సాధారణంగా 60 నుండి 65 సంవత్సరాల మధ్యన ఉన్నటువంటి వారికి వచ్చే అవకాశాలు ఉన్నాయనీ, దీనినీ కణజాలం పరీక్షల వలన, లేదా బయాప్సీ ద్వారా గుర్తించవచ్చునని అన్నారు. హెచ్‌సిజి ఎమ్మెన్నార్ క్యాన్సర్ సెంటర్ ఒంగోలు అసోసియేట్ మార్కెటింగ్ మేనేజర్ సంద్రపాటి ప్రభాకర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం, ఎంప్లాయ్ హెల్త్ కార్డులు ఉన్నవారికి ఉచిత సేవలు పొందవచ్చునని ఇంకా మరిన్ని వివరాలకు 74160 01416, 99897 43656 కు ఫోన్ ద్వారా వివర ములు తెలుసుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో మెహర్ కుమార్, రీడ్స్ సంస్థ డైరెక్టర్ కత్తి అనో రావు, లార్డ్స్ సంస్థ డైరెక్టర్ చిట్లూరి ఏలీయా, రాచర్ల, గిద్దలూరు, కొమరోలు మండలాల ఐసిడిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'డయేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అడవి పల్లెపాలెం గ్రామపంచాయతీ లోని పాండురంగాపురం నందు గురువారం గ్రామీణ మంచినీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో స్టాఫ్ డయేరియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ.వో. పి. ఆర్. అండ్ ఆర్ .డి, ఇన్చార్జి డి .ఎల్. పి. ఓ. పులి శరత్ బాబు మాట్లాడుతూ డయేరియా వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలోని ప్రజలందరూ పరిశుభ్రమైన తాగునీరు తీసుకోవాలని, కుళాయిల ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితం కాకుండా గ్రామపంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తినే ఆహార పదార్థాల విష యంలో కూడా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటే డయేరి యా లాంటి వ్యాధులను అరికట్టవచ్చునని శరత్ బాబు అన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ మంజూరు భాష ఆధ్వర్యంలో మంచి నీటి పరీక్షలను గ్రామంలో నిర్వహి ంచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డయేరియా పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్య శాఖ సిబ్బంది వివరించారు. గ్రామంలో డయేరియా పట్ల జాగ్రత్తల గురించి చైతన్య పరు స్తూ ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో జల్ జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పి. కిరణ్ కుమార్, ఎం. ఆర్. సి శశి కిరణ్, పంచాయితీ కార్యదర్శి బి. రాజశేఖర్, అంగన్వాడి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ సక్రమంగా నిర్వహించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ కె రాజాదెబోరా అధ్యక్షతన భట్టిప్రోలు మండల సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వెల్ఫేర్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి వెల్ఫేర్ అసిస్టెంట్,పెన్షన్ పంపిణీ సక్రమంగా జరిగేలాగా సరియైన జాగ్రత్తలు తీసుకోవాలని,ఫీజు రీయింబర్స్మెం ట్(ఎం టి యఫ్-ఆర్ టి ఎఫ్)కు సంబంధించి పెండింగ్ ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని,సమయానికి కార్యాలయానికి వచ్చి సమయపాలన పాటించాలని తప్పనిసరిగా హాజరు వేయాలని మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచించారు.ఈ సమావేశంలో భట్టిప్రో లు ఎంపీడీవో జె వి బి మల్లికా ర్జున,రేపల్లె అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె సత్యనారాయణ మరియు భట్టిప్రోలు మండల పరిధి లోని గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పి ఎం డి ఎస్ సాగు ద్వారా భూ సారాన్ని పెంపొందించుకోవాలి

**వై రామకృష్ణ**



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ పిన్ని బోయిన వారి పాలెం, నందిరాజు తోట గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం విధానంతో సాగు చేయుచున్న బి శరత్ చంద్ర బోస్, జై చలమయ్య కు చెందిన 28 ఎకరాలలో పిఎండిఎస్ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వై రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రధాన పంట వేయడానికి ముందుగా రబ్బి పంట నూర్పుడి అయిన వెంటనే పచ్చి రొట్టి, పప్పు జాతి, చిరుధాన్యాలు, స్వగంధ్రవ్యాలు, ఆకుకూరలు, కూరగాయలకు వంటి జాతులకు చెందిన 30 రకాల విత్తనాలను పొలంలో వెదజ ల్లాలని 45 రోజులు తర్వాత ఈ పంటను భూమిలో కలియ దున్నుటవలన భూమిలో సేంద్రీయ కార్బన్ పెరిగి ప్రధాన పంటకు కావాల్సిన అన్ని రకాల పోషకాలు లభ్యమవుతా యని ఆరోగ్యకర పంట ద్వారా అధిక దిగుబడి పొందవచ్చు ఈ పీఎండిఎస్ ను పశు గ్రాసముగా, ఆకుకూరలు, కూరగాయలు ద్వారా కొంత ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి వాణిశ్రీ, బాపట్ల మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వి ఏ ఏ నాగలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై వి శివరావు, ఐ సి ఆర్ పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సీపీయస్ ఉద్యోగుల పై ఉన్న కేసులను ఉపసంహరించడం పట్ల ఏపీసీపీయస్సీ హర్షం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సిపిఎస్ ఉద్యోగులపై గత ప్రభుత్వంలో నమోదయిన కేసులను గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎత్తివేస్తున్నట్లు అసెం బ్లీలో ప్రకటించడంపై ఆంధ్ర ప్రదేశ్ సిపిఎస్ ఎంప్లా యిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్ హర్షం వ్యక్తం చేశారు.గురువారం మం డలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హక్కులను పరిరక్షించినట్లు అయిందని ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూనే గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన జిపిఎస్ చట్టాన్ని కూడా ఇదే అసెంబ్లీ సమావేశంలో రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని ఆయన డిమాం డ్ చేశారు.అలాగే సిపిఎస్ రద్దు పై కూడా త్వరలో విధాన పరమై న నిర్ణయం తీసుకొని ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేయా లని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పశువులలో లింపి స్కిన్ వ్యాధి నివారణకై టీకాలు వేయించండి: మద్దు హనుమంతరావు



బాపట్ల మేజర్‌న్యూస్: లంపీ స్కిన్ వ్యాధి రైతులకు ఆర్థికంగా నష్టం కలుగ జేయు అతి ముఖ్యమైన వ్యాధి. ఈ వ్యాధి పశువుల మధ్య అతివేగంగా వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి పాక్స్ విరిడే కుటుంబం కాప్రిపాక్స్ జాతి వైరస్ వలనసంభవిస్తుంది అని తెలియజేశారు బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మద్దు హనుమంతరావు. వ్యాధి వ్యాప్తి : ఈ వ్యాధి అన్ని వయసులలో వున్న ఆవు, గేదె జాతి పశువులలో కనిపిస్తుంది. జోరీగలు, దోమలు,ఈగలు, పిడుదులు వంటి రక్తాన్ని పీల్చే పురుగులు కుట్టడం ద్వారా ఒక పశువు నుండి మరోదానికి వ్యాపిస్తుంది. వర్షాకాలంలో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా వుంటుంది.

**వ్యాధి లక్షణాలు** : వ్యాధి సోకిన పశువులలో 105ఫా ఫారన్ హీట్ వరకు జ్వరం ఉంటుంది. కళ్ళు నుండి నీరు కారడం, ముక్కు నుండి స్రావాలు, నోటి నుండి చొంగ కారుతుంది. తీవ్రంగా వ్యాధి సోకిన పశువు యొక్క శరీరం మీద కణతలు/బొడిపెలు ఏర్పడతాయి. వీటి ప్రభావం 7 నుండి 12 రోజుల వరకు ఉంటుంది. ఈ బొడిపెలు పగిలిచర్మం మీద గాయాలు ఏర్పడతాయి. వ్యాధి సోకిన పశువులు నీరసించిపోతాయి.మేత,నీరు తీసుకోవు, పాల ఉత్పత్తి గణనీయంగా పడిపోతుంది. చూడి పశువులు ఈసుకుపోతాయి. తక్షణమే వైద్యం అందించకపోతే పశువు మరణించే అవకాశం ఉంది.

**చికిత్స** : వ్యాధి లక్షణాలున్న పశువులను వేరుచేసి పశు వైద్యుని పర్యవేక్షణలో చికిత్సనందించాలి. లక్షణాలను బట్టి యాంటీ పైరటిక్స్, యాంటీ బయోటిక్స్, యాంటీ హిస్టమినిక్స్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ మందులు ఇవ్వాలి. పశువు నీరసం నుండి కోలుకునేందుకు బి. కాంప్లెక్స్ మందులు ఇవ్వాలి. పశువులకు తేలికగా జీర్ణమయ్యే రాగి జావ వంటి ఆహార పదార్థాలను ఇవ్వాలి.

**వ్యాధి నివారణ:** వ్యాధిగ్రస్త పశువులను ఇతర ప్రదేశాలకు రవాణా చేయరాదు మరియు సంతలలో క్షయ విక్రయాలు చేయరాదు. వ్యాధి గ్రస్త పశువులను విడిగా కట్టివేసి మేత, నీరు వేరే తొట్టెలలో అందించాలి. కీటక నియంత్రణ మందులు పిచికారి చేయాలి, దోమ తెరలను వాడాలి, వేపాకు పొగ వెయ్యాలి.

**నివారణకై టీకాలు** : జిల్లాలో ముద్ద చర్మ వ్యాధి పై పశు పోషకులకు అవగాహన కల్పిస్తున్నాము. ఈ వ్యాధి నివారణకై జిల్లాలో 27000 తెల్ల పశువులకు టీకాలు వేస్తున్నాము. ఈ వ్యాధి నిరోధక టీకాలు వేయుటకు మీ వద్దకు వచ్చే పశు సంవర్ధక శాఖ సిబ్బందితో సహకరించి మీ పశువులకు టీకాలు వేయించుకోవాలి.

# ఒంగోలు డెయిరీని పున:ప్రారంభించాలి

## డెయిరీ పూర్వ వైభవానికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలి

## రూ 1000 కోట్ల విలువైన డెయిరీ ఆస్తులకు రక్షణ కల్పించాలి

## సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘాల నేతలు






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ పాల కేంద్రం ఒంగోలు డెయిరీ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి, ఒంగోలు డెయిరీ వెంటనే ప్రారంభించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఒంగోలు డెయిరీని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గుజ్జుల ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ 1975లో పాల సేకరణ కేంద్రంగా ప్రారంభమైన ఒంగోలు డెయిరీ 1994కి రెండున్నర లక్షల లీటర్ల పాలు సేకరించి స్థాయికి ఎదిగింది అన్నారు. పాల రైతులు రూపాయికి రూపాయి కూడ పెట్టి ఒంగోలు డెయిరీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. 1987లో పాల్గొని కర్మాగారానికి శంకుస్థాపన కూడా జరిగిందన్నారు. పాల్పడి కర్మాగార స్థలానికి పాల రైతులు రూ.19లక్షలు విరాళంగా ఇచ్చారన్నారు. డెయిరీ 2006నాటికి రూ.48కోట్ల అప్పుల్లోకి వెళ్లిందన్నారు. దీంతో ఎన్ డిడిబి దేవిని స్వాధీనం చేసుకొని 2012 నాటికి అప్పులు తీర్చి డెయిరీని లాభాల బాటలో నిలిపి వెళ్లిందన్నారు. 2014 వరకు లాభాల బాటలో నడిచిన డైరీని సహకార రంగం నుండి కంపెనీ యాక్ట్ లోకి తీసుకుపోవటంతో తిరిగి డెయిరీ సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఒంగోలు డెయిరీ పూర్వాధ్యక్షులు రామారావు మాట్లాడుతూ డైరీ సహకార సంఘం నుండి కంపెనీ యాక్ట్‌లోకి పోయిన నాటి నుండి పరిపాలనంత కేవలం వ్యక్తుల చేతుల్లోకి పోయి పూర్తిస్థాయిలో నాశనమైందన్నారు. ఆచార్య రంగ కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ ఒంగోలు డైయిరీని సహకార రంగంలోనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అమూల్ డెయిరీ కూడా గుజరాత్లో సహకార రంగంలో, దేశవ్యాప్తంగా కార్పొరేట్ రంగంలో ఉందన్నారు. సహకార రంగంలో ఉంటే ఏకపక్ష నిర్ణయాలు జరగవు అన్నారు. ఒంగోలు డెయిరీ జిల్లాలోని పాల రైతులకు జీవనాధారం అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ఒంగోలు డైరీ సహకార సంఘం నుండి కంపెనీ యాక్ట్ లోకి పోయేనాటి నుండి అనేక రూపాలలో ఉద్యమాలు నిర్మించామన్నారు. ఏ సంఘానికి ఆ సంఘం విడివిడిగా చేయడం వల్ల పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఒంగోలు డైయిరీ పరిధిలోని పాల రైతులు రూపాయికి రూపాయి కూడా పెట్టుకుని ఏర్పాటు చేసుకున్నా ఒంగోలు డెయిరీ ఆస్తుల పరిరక్షణ ప్రభుత్వం తీసుకోవాలన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి ఒంగోలు డైరీ పునరుద్ధరణ ఉద్యమాన్ని రైతాంగ ఉద్యమాంగా మార్చాలన్నారు. ప్రతి రైతాంగ కుటుంబం ఇంట్లోకి ఉద్యమ పరిస్థితులు తీసుకువెళ్లాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఇంకా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, సిపిఐ ఎంఎల్ నాయకురాలు, ఎస్. లలిత కుమారి, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వల్లం రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్ల కోసం పాట్లు

**మొదటి పేజీ తరువాయి** తల్లిదండ్రులు అంటున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్నికల విధుల కోసం వచ్చిన తహసీల్దార్లను ఇటీవల బదిలీలు చేశారు. దీంతో జిల్లాలో అనేక కార్యాలయాల్లో తహసిల్దార్ బాధ్యతలను డిటిలకు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు అప్పగించారు. సర్టిఫికేట్ల జారీకి ఇన్‌చార్జ్ తహసిల్దార్లకు లాగిన్ లేకపోవడంతో సర్టిఫికేట్లు తాము అందించలేమని చేతులెత్తేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కొత్త తహసిల్దార్ విధుల్లోకి చేరే వరకు సర్టిఫికేట్లు రావని చెబుతుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఈడబ్ల్యుఎస్ సర్టిఫికేట్ల విషయంలో కొందరు తహసిల్దార్లకు అవగాహన లేకపోవడంతో కొన్ని చోట్ల విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకున్నా పెండింగ్‌లో ఉంచారు. మరికొన్ని చోట్ల లాగిన్ లేకుండా తాము ఏమిచేయలేమని చెబుతుండటంతో విద్యార్థులకు సకాలంలో సర్టిఫికేట్లు అందకపోవతే విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. జిల్లావ్యాప్తంగా అధిక భాగంగా ఈ సమస్య అన్ని మండలాల్లో ఉన్నప్పటికీ జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాకపోవడంతో సర్టిఫికేట్ల కోసం ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.సమస్యను పరిష్కరించకపోతే విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంది.

# దేశంలో టాగోర్ సాంస్కృతిక సముదాయాల పథకం అమలకు చర్యలేవి: ఎంపి మాగుంట

**మొదటి పేజీ తరువాయి** చేసి ఆమోదించవలసివున్నదని తెలిపారు. ఈ పథకం క్రింద ప్రస్తుతం వున్నరబీంద్ర భవనాలను పునరుద్ధరణ, పునర్నిర్మాణం, స్థాయి పెంపు, ఆధునీకరణ, విస్తరణ వంటి పనులు, రాష్ట్రాల రాజధానులలో ముఖ్య పట్టణాలలో క్రొత్తవాటి నిర్మాణం చేయబడునని తెలిపారు. పూర్తి ప్రతిపాదనలతో వచ్చిన ప్రాజెక్టులను మాత్రమే మంత్రిత్వ శాఖ పరిగణలోకి తీసుకొంటుందని, ఉప కమిటీ సాంకేతిక పరిశీలన అనంతరం వాటిని జాతీయ మూల్యాంకన కమిటీ ఆమోదించునని తెలిపారు. వీటి ఏర్పాటు, పనితీరుపై ఒక అథారిటీ నియామకంపై ఎలాంటి ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర లేవని, కాని భౌతిక తనీఖీలు చేయుటకు ఈ పథక మార్గదర్శకాలు ఉపయోగపడునని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# నేరాల నియంత్రణలో రాజీపడొద్దు

**మొదటి పేజీ తరువాయి** గస్తీ ముమ్మురం చేయాలని, అసాంఘిక చర్యలపై అడ్డుకట్ట వెయ్యాలన్నారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విజబుల్ పోలీసింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలు స్వీకరించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో బీట్లు తిరిగే సమయంలో చెడునడత, హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలన్నారు. సిబ్బందికి కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, అలాగే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, సిబ్బందికి ఏమన్నా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని తెలిపారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుమన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కోమలి ఫెర్టిలిటీ సెంటర్‌లో ఘనంగా ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని సౌత్ బైపాస్ రోడ్‌లో ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లోని కోమలి ఫెర్టిలిటీ సెంటర్‌లో ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోమలి ఫెర్టిలిటీ సెంటర్‌లో 25 జంటలు ఈ వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పిల్లలు ఆసుపత్రిలో రోజంతా ఆహ్లాదకరంగా గడిపారు. డా. ప్రతిమ, ఫెర్టిలిటీ కన్సల్టెంట్ మాట్లాడుతూ ఈ విభాగాన్ని ఏడాదిన్నర క్రితం ప్రారంభించామని, తక్కువ వ్యవధిలో పిల్లలు లేని దంపతులకు అధునాతన సాంకేతికతతో సంతానోత్పత్తి చికిత్స పొందిన 200 మందికి పైగా జంటలకు చిరునవ్వు తీసుకొచ్చామన్నారు. సామాన్య ప్రజలకు సంతానోత్పత్తి చికిత్సలు చేరువయ్యేలా అందుబాటు ధరలో వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారు ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.



# తాగునీటి శాశ్వత పరిష్కారానికి చర్యలు



**మొదటి పేజీ తరువాయి** రెండు నెలలకు సరిపడా నీరు ఉందని, నీటి సరఫరాకు ఎలాంటి సమస్య లేదన్నారు. తదుపరి జల శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. కాపర్ సల్ఫేట్, బ్లీచింగ్ ప్రక్రియ, క్లోరినేషన్ ప్రక్రియ తదుపరి శుద్ధ జలం తయారీ విధానాలు, సరఫరా ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. నీటి సరఫరాలో అంతరాయం లేకుండా రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. 0.2 పిపిఎం ప్రకారం శుద్ధ జలాలను ప్రజలకు సరఫరా చేస్తున్నామన్నారు. పైప్‌లైన్ లీకేజీ నియంత్రిస్తామన్నారు. వర్షాకాలంలో మురుగు నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లేలా మురికి కాల్వలలో పూడికతీత పనులు చేపట్టామన్నారు. తదుపరి మూల పాలెం సమీపంలోని 19.50ఎకరాలలో డంపింగ్ యార్డ్‌ను ఆయన పరిశీలించారు. చెత్త సంపద కేంద్రం వినియోగంలోకి తీసుకురావాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి కేటాయించిన సంబంధిత ఏజెన్సీలు చెత్త సంపద కేంద్ర నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. 35 వేల మెట్రిక్ టన్నుల చెత్త రీసైక్లింగ్ చేయాల్సి ఉందన్నారు. లేకుంటే సంబంధిత సంస్థలకు నోటీసులు జారీ చేయాలన్నారు. జిందాల్ పవర్ ప్లాంట్‌కు మరికొంత చెత్త పంపడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పలు సూచనలు చేశారు. మరుగునీటి కాలువలలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పోలీస్ కవాత్ మైదానంలో నిర్వహించడానికి నీరు నిల్వ లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట బాపట్ల ఆర్డీవో జి.రవీందర్, మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్, డిఈ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.


**Bapatla Womens Engineering College**
Bapatla-522101, Bapatla District, A.P.

Approved by AICTE & Affiliated to Acharya Nagarjuna University, Guntur
Accredited by NAAC
GBC Road, Mahatmajipuram, BAPATLA-522102, Bapatla District, A.P.
Website: www.bwecbapatla.ac.in; Email: bwecbapatla@gmail.com;
Mobile: 8332854767

**B.TECH. ADMISSION NOTIFICATION for Category-B NRI seats for 2024-2025 Academic Year**

Applications are invited from the eligible candidates who are desirous of taking admission into 1st Year B.Tech. Courses in CSE/AI-ML/ECE branches under Category-B NRI candidates (Daughters of NRIs) for the academic year 2024-2025.

Application and guidelines for admission can be obtained from the college office or download from the college website. Filled-in applications along with the copies of relevant documents have to be submitted at the college office in person during the working hours on or before 27.07.2024. The eligibility and admissions will be done as per the guidelines of APSCHE. For more information visit our college website www.bwecbapatla.ac.in

Place: BAPATLA
Date: 25.07.2024
Sd/- PRINCIPAL



**Bapatla Engineering College (Autonomous)**
Bapatla-522102, Bapatla District, A.P.

Approved by AICTE & Affiliated to Acharya Nagarjuna University, Guntur
Accredited by NAAC
GBC Road, Mahatmajipuram, BAPATLA-522102, Bapatla District, A.P.
Website: www.becbapatla.ac.in; Email: bec_principal@yahoo.co.in;
bec.principal@becbapatla.ac.in; Mobile: 9440730035

**B.TECH. ADMISSION NOTIFICATION for Category-B NRI seats for 2024-2025 Academic Year**

Applications are invited from the eligible candidates who are desirous of taking admission into 1st Year B.Tech. Courses in CE/ CSE/ CSE-Cyber Security/ CSE-Data Science/ CSE-AI&ML/ ECE/ EEE/ IT/ ME branches under Category-B NRI candidates (Sons & Daughters of NRIs) for the academic year 2024-2025.

Application and guidelines for admission can be obtained from the college office or download from the college website. Filled-in applications along with the copies of relevant documents have to be submitted at the college office in person during the working hours on or before 27.07.2024. The eligibility and admissions will be done as per the guidelines of APSCHE. For more information visit our college website www.becbapatla.ac.in

Place: BAPATLA
Date: 25.07.2024
Sd/- PRINCIPAL

# కేటుగాళ్ల నుండి మా ప్రైవేటు వైద్య వ్యవస్థను కాపాడండి: డాక్టర్ హక్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడి నీ మర్యాదపూర్వకంగా కలిసి పూల బుక్కెను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు బాపట్ల జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ డాక్టర్ హక్ సెక్రటరీ డాక్టర్ మధు సాల్మన్. ఈ సందర్భంగా ఎస్పీ సభ్యులను సాదరంగా ఆహ్వానించి బాపట్ల లో అందిస్తున్నటువంటి వైద్య సేవలు సూపర్ స్పెషాలిటీ సర్వీసులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ హక్ మాట్లాడుతూ బాపట్లలో గత కొంతకాలంగా ఐఎంఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు గురించి మరి ముఖ్యంగా గత సంవత్సరం ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో సూర్య కాళీ ఫంక్షన్ ప్లాజా నందు నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో పోలీస్ సిబ్బంది వారికి అందించిన వైద్య సేవలు గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో ఐఎంఏ వారు తమ వంతు బాధ్యతగా ఉచిత మెడికల్ క్యాంపులు ఉచిత వైద్య సలహాలు ప్రజలకు పోలీసు వారికి అందుబాటులో ఉండుటకు కార్యచరణ చేపడుతున్నట్టు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు ఈ విధమైన సేవలను ప్రజలకు పోలీసులు అందించడం గూర్చి మంచి శుభ పరిణామం తెలియజేశారు. అదేవిధంగా గతంలో గుంటూరు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తూ పట్టణంలోని కిడ్నీ రాకెట్ కుంభకోణాన్ని, ముఠాలుగా ఏర్పడి ప్రైవేటు వైద్యులపై దాడులు డబ్బులు కోసం బ్లాక్ మెయిలింగ్ చేసే వారిని ప్రధానంగా అణచివేశారని వివరించారు. అలాగే బాపట్లలో గత కొంతకాలంగా ఇదే పందాలు కొంతమంది వ్యక్తులు చేస్తున్నారు కావున తమ దృష్టికి తీసుకువస్తున్నావని ఇండియన్ పీనల్ కోడ్ లో వైద్యులకు కల్పిస్తున్నటువంటి రక్షణ చట్టాల గురించి వివరిస్తూ ఈ చట్టాలను ఒక పోర్టల్ రూపంలో ప్రజలకు వైద్యులకు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించే విధంగా ప్రతి హాస్పటల్ ల్యాబ్ స్కాన్ సెంటర్లో విధిగా ప్రదర్శించాలని తెలిపారు. వారి విధులకు ఆటంకం కలిగించే అరాచక శక్తులపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ సెక్రటరీ మధు సాల్మన్, పాలపర్తి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన అనగాని శివప్రసాద్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని ముత్తుపల్లి గ్రామంలో గురువారం ఎత్తిపోతల పథకం పునార నిర్మాణం కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుబ్బయ్య మాట్లాడుతూ ముత్తుపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా గ్రామంలో 1200 ఎకరాలకి సాగునీరు అందించి రైతులకు మేలు కలుగుతుందని ఆయన అన్నారు. అనంతరం మండలంలోని దిండిగ్రామంలో టిడిపి పార్టీ యూనిట్ ఇంచార్జ్ యేమి నేని నరసింహ తండ్రి వెంకటేశ్వర రావు అకాల మరణానికి చింతిస్తూ ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనగానిశివప్రసాద్ ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట యాదవ్, తాత ఏడుకొండలు, నగరం, నిజాంపట్నం టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చావలి గ్రామ సర్పంచ్ కు అవార్డు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మం డలం చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరా వుకు శ్రీ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో "బంగారు కామధేనువు" బహుమతి ప్రధానం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో హోటల్ సుప్రభాత్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సినీ నటులు పృధ్వీరాజ్(30 ఏళ్ల ఇండస్ట్రీ) చేతుల మీదుగా శ్రీనివాసరావు సత్కరించి బహుమతి అందించారు.ఈ సందర్భంగా పృథ్వీ మాట్లాడుతూ రాజకీయ రంగంలోనే కాక, రంగస్థలంపై మక్కువతో అనేక నాటకాలలో పాత్ర లను పోషించి పలువురు మన్ననలు పొందార న్నారు. ఈయన ప్రదర్శించిన నాటకాలలో ముఖ్యంగా సత్యహరి చంద్ర పౌరాణిక నాటకంలో హరిచంద్ర మరియు విశ్వా మిత్ర పాత్రలు శ్రీనివాసరావుకు మంచి గుర్తింపు తెచ్చా యన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక పలు ప్రాంతాలలో రెండు వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చిన శ్రీనివాసరావును సత్కరించటం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈయ న ప్రదర్శించిన పరిషత్ నాటకాలలో కొన్నింటికి నంది అవార్డు లభించింది అన్నారు.ఈ కార్యక్రమంలో జబర్దస్త్ నటుడు అప్పారావు ఆయన సతీమణి,సంస్థ ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ శ్రీనివాసరా వుకు అవార్డు అందిన సందర్భంగా వేమూరు మండలా నికి చెందిన జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వూసా రాజేష్, వెలివెల ధర్మేంద్ర,సోమరౌతు శివపద్దయ్య,దాసరి శ్రీనివాసరావు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,చావలి గ్రామానికి చెందిన పలువురు శ్రీనివాసరావు అభినందించారు.

# పోలీస్ స్టేషన్‌లకు మూల స్థంభాలు సిబ్బందే

- విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ల దొంగతలపై ప్రత్యేక టీం ఏర్పాటు చేస్తాం
- ప్రజలతో పోలీసులు సత్సంబంధాలు కల్గి ఉండాలి
- అరుష్ కిడ్నప్‌పై విచారణ చేయిస్తా
- స్వీపర్‌ను ఆప్యాయంగా పలకరించిన ఎస్పీ
- పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పోలీస్ స్టేషన్‌లకు మూల స్థంబాలు సిబ్బందేనని, వారు ప్రజలు పట్ల నడుచుకునే ప్రవర్తనతో ముడి పడి ఉందని జిల్లా ఎస్‌పి ఆర్.దామోదర్ అన్నారు. ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఎస్. పి మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు, వ్యవసాయ బోర్లుకు సంబంధించిన వైర్లు, స్టాటర్ బాక్స్‌లు, గేదలు దొంగ తనలు ఎక్కువగా జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని, విద్యుత్ శాఖ అధికారులు కూడా కలసి వీటి గురుంచి పిర్యాదు చేశారు అన్నారు. దీనిపై ఎ.ఎస్.పితో టీం ఏర్పాటు చేస్తామన్నారు. నిందితులపై పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. 2019లో మండలంలోని రెడ్డి నగర్ చెందిన అరుష్ రెడ్డి కిడ్నప్‌కు గురి అయ్యాడు. దీనిపై విచారణ చేయిస్తామన్నారు. స్టేషన్లో పెండింగ్ ఫైల్స్ తనిఖీ నిర్వహించి కేసులను త్వరిత గతిన పూర్తి చేయాలని, మహిళలు, పిల్లలు భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, నేరాలను అరికట్టెందుకు గస్తి ముమ్మరం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేషన్లో స్వీపర్‌గా పని చేస్తున్న కొండమ్మను ఎస్‌పి ఆప్యాయతతో పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలు సుకున్నారు. ఆమెకు ఎస్‌పి ఐదు వందలు రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు తీరుపై అసహనం వ్యక్తపరచిన ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దళితులపై చిన్న చూపు చూపుతూ వారిపట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతున్నదని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుపూడి విక్టర్ ప్రసాద్ అన్నారు.భట్టిప్రోలు మం డలం పెసర్లంక గ్రామంలో యన్నం సురేష్ పొలంలో వేసిన అక్రమ రోడ్డు నిర్మాణ వివాదం విషయంలో ఆయన విచారణ కొరకు గురువారం సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్ పొలం విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితుల పట్ల జరుగుతున్న దాడులను నియంత్రించేందుకు అధికార యంత్రాంగం ఎందుకు జాప్యం చేస్తుందో తెలపా లన్నారు. అనంతరం ఆయ న విలేకరులతో మాట్లాడు తూ జూన్ 18వ తేదీన పెస˘ర్లంక గ్రామానికి చెందిన యన్నం సురేష్,అతని కుటుం బ సభ్యులపై దాడి చేసి పంట పొలంలో పంటను ధ్వంసం చేసి పొలం మధ్యలో నుండి రోడ్డు వేశార న్నారు. దీనిపై సురేష్ పోలీస్ అధికారులకు,రెవెన్యూ అధికారులకు న్యాయం చేయమని అర్జీ పెట్టుకున్నా డన్నారు. దీనిపై వారు సురేష్ కు న్యాయం చేయక˘పోగా పోలీస్ అధికారులు పొలం పరిశీలన పేరుతో వచ్చి బాధితుని బెదిరించారని యన్నం సురేష్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించారన్నారు.పెసర్లంక గ్రామానికి వచ్చిన ఆయన అక్రమంగా పంట పొలంలో నుండి వేసిన రోడ్డును పరిశీలించి విచారణ జరిపిన పోలీస్ యంత్రా ంగం తీరుపై మండి పడ్డారు.కేవలం పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల తప్పిదం వల్లనే బాధిత కుటుం బం పై పలుసార్లు దాడు లు జరిగాయని ఆయన పేర్కొన్నారు.యన్నం సురేష్ తండ్రికి గత 40 సంవ త్సరాల క్రితం అసైన్డ్ భూమికి పట్టా ఇచ్చి పాస్ బుక్ ఇచ్చారని తండ్రి మరణించిన అనంతరం యన్నం సురేష్ పేరున పట్టాదారు పాస్ బుక్,అడంగల్,వన్ బి,లో నమోదు చేయబడిందన్నారు. ఒక దళిత కుటు ంబం పై దాడి చేసి దౌర్జన్యంగా పంట పొలంలో నుండి రోడ్డు వేశారని,రెవిన్యూ అధికారులకు,పోలీసు అధికారులకు బాధితుడు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు తాత్సారం చేయటంతో స్వయంగా తానే పొలం వద్దకు రావడం జరిగిందన్నారు. ఇక్కడ పరిశీల నలో అధికా రుల తప్పిదం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తక్షణమే రోడ్డును తొలగించి నిందితులపై కేసు నమో దు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ,వేమూరు సిఐ పసుపులేటి రామకృష్ణ,భట్టిప్రోలు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు, కొల్లూరు ఎస్సై రవీంద్రారెడ్డి,భట్టిప్రోలు ఇన్చార్జి డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరావు,సోషల్ వెల్ఫేర్ డిడి భట్టిప్రోలు మండలం ఎంపీడీవో జె వి బి మల్లికార్జున రావు తో పాటు మండలంలోని రెవెన్యూ అధికారులు,సర్వేయర్లు,వీఆ ర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

**తెలుగు రైతు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు**



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సీఎం నారా చంద్రబాబు నాయుడు ద్యేయం అని తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అధిక నిధులు సాధించిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. 2024 - 2025 కేంద్ర బడ్జెట్ లో అమరావతి రాజధానికి 15 వేల కోట్లు అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం హర్షణీయం అన్నారు. ఆంధ్ర రాష్ట్ర జీవనాడి అయి నా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించేం దుకు సుముఖత చూపడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధు లు ఎన్డీఏ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఆంధ్ర రాష్ట్రానికి శుభపరిణామం అని తెలుగు రైతు ఒంగో లు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు అన్నారు.

## ఢిల్లీ పర్యటనలో కోన కు వ్యతిరేకంగా మరో వర్గం





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఇన్చార్జి బాధ్యతలు కోసం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత బాపట్ల నియోజకవర్గ వైయ స్సార్సిపి ఇంచార్జ్ కోన రఘుపతికి వ్యతిరేకంగా మరో వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కాపు సామాజిక వర్గం నాయకుడు మాడా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి వెళ్లి మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డిని కలిసి సంఘీభావం తెలిపి అనంతరం వైఎస్ ఆర్సిపి నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య, బాపట్ల మండల జడ్పీటీసీ పిన్నిబోయిన సుందర్ సింగ్, పెద్ద గొల్లపాలెం సర్పంచ్ యల్లావుల సురేష్ యాదవ్. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లా డుతూ ఢిల్లీలో జగన్ నిర్వహిస్తున్న నిరసన కార్యక్ర మంలో మేమందరమూ పాల్గొన్నామని, త్వరలో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతా రని చల్లా రామయ్య విలేఖరులకు తెలియజేశారు.

# పెండింగ్ కేసులు పరిష్కరించాలి

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ సందర్శించి పోలీసు స్టేషన్‌లోని లాకప్, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జిడి, రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను, వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలన్నిటిని పరిశీలించారు. పని చేయుచున్న సిబ్బంది వివరాలు, వారి విధి నిర్వహణ పని తీరు గురించి ఆరాతీశారు. ప్రతి స్టేషన్ ఆవరణను పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్ ఫైల్స్‌ను తనిఖీ నిర్వహించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, స్టేషన్ రికార్డ్స్ అన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. మహిళలు, పిల్లలు భద్రత విషయంలో ప్రతిఒక్కరు అప్రమత్తంగా




ఉండాలని, అలాగే నేరాలను అరికట్టేందుకు గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక చర్యలపై అడ్డుకట్ట వెయ్యాలన్నారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. ఎస్సై కే.విజయ్ కుమార్, ఏఎస్ఐ మోహన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.




# తాటిపర్తి వ్యాఖ్యలపై టిడిపి శ్రేణులు ఆగ్రహం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నోరు ఉందికదా అని ఎలా పడితే ఆలా మాట్లాడితే ఊరుకోమన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. అన్నా క్యాంటీన్‌లో అన్నం తినే పేదలను బిచ్చగాళ్ళతో పోల్చడం తాటిపర్తి చంద్రశేఖర్‌కు సిగ్గుచేటు అనిపించలేదా అని ప్రశ్నించారు. అన్నం తినే ఎవరూ అన్నా క్యాంటీన్ గురించి హేళనగా మాట్లాడరని మరి చంద్రశేఖర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పేద ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. గతంలో కూడా నోరు ఉంది కదా అని మీడియా సమావేశాలలో ఎలా పడితే ఆలా మాట్లాడుతున్నారని అన్నారు. మరోసారి ఇలా మాట్లాడితే ఖచ్చితంగా చట్టపరంగా చంద్రశేఖర్ పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పరబ్రహ్మ స్వరూపమైన అన్నంపై మాట్లాడిన ఎవరు బాగుపడిన చరిత్రలేదని తెలిపారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అన్న క్యాంటీన్లు పెట్టేది పేద ప్రజల కడుపు నింపటానికి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు సంటిచాట్ల యేసులు. తెలుగు యువత నాయకులు దొడ్డ శేషాద్రి, టి.ఎన్.టీ.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, చల్ల వెంకటేశ్వర్లు. కడిమెట్ల శ్రీనివాసయాదవ్, కల్లె రవి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే రైతులకు నూతన విద్యుత్ కనెక్షన్లు

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండలంలో నూతనంగా 280 మంది రైతులకు నూతన విద్యుత్ మోటార్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు త్వరితగచ్చిన ఆ పనులు త్వరలోనే పూర్తికానున్నట్లు సబ్ డివిజన్ డి ఈ ఈ సురేంద్ర బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ దీపక్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా మండలానికి సుమారు 620 మంది రైతులు నూతన విద్యుత్ మోటారు కనెక్షన్ల కోసం అనుమతి కోరి ఉన్నారని త్వరలోనే వాటికి సంబంధించిన వివరాలు తెలుపుతామన్నారు.




## టిఆర్ఆర్‌లో ఆర్థిక సేవలు, సదుపాయాలు పై

# ఐసిఎస్ఎస్ఆర్ జాతీయ సెమినార్

కందుకూరు, మేజర్‌న్యూస్: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశంలో ఆర్థిక సేవలు- అవకాశాలు, సమస్యలు మరియు సవాళ్లు' అను అంశం మీద ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్, ఆర్థిక సేవల యొక్క ఆవశ్యకతను, ఆర్థిక సదుపాయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ సెమినార్ ఏర్పాటుచేసిన కళాశాల అర్థశాస్త్ర విభాగాన్ని అభినందించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డి.కామయ్య, తమ సందేశాన్నిస్తూ వివిధ రకాలైన ఆర్థిక సేవలు ప్రజలకు అందుబాటులో రావాలని ఆకాంక్షించారు. ఆర్థిక కార్యకలాపాలు మరియు ఈ సెమినార్ లో చర్చించబోతున్న వివిధ వైవిధ్య భరితమైన అంశాలను వివరించారు. ప్రధాన ఉపన్యాసం చేసిన జవహర్లాల్ నెహ్రూ విద్యాలయం, న్యూఢిల్లీ కు చెందిన ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ భారత దేశంలో ఈ ఆర్థిక సేవల యొక్క పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏడుకొండల నరేంద్ర వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ చర్చల్లో కే.కళ్యాణ్, డిపిఎం, డి ఆర్ డి ఏ, ప్రకాశం జిల్లా- కే. హరిబాబు, ఏజీఎం, యూనియన్ బ్యాంక్- వివి మధుసూదన్ రావు, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్, కందుకూరు పాల్గొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ తమిళనాడులో అసోసియేట్ ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ సి.హెచ్ శంకర్రావు , క్రైస్ట్ యూనివర్సిటీ బెంగళూరు కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కె నరేష్ రాజా, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ తిరుపతి స్వామి , డాక్టర్ కే. సుజాత, డాక్టర్ కె వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

## మార్కాపురం ఎమ్మెల్యే కందులకు హామీనిచ్చిన మంత్రి లేకేష్



పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఐటి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి హామీ నిచ్చారు.పొదిలి మండలంలో గత కొన్నేళ్ళుగా నెలకొన్న పలు సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు.వెనుకబడ్డ పశ్చిమ ప్రాంతంలోని వెలుగొండ ప్రాజక్టును వెంటనే పూర్తి చేసి,వెలుగొండ ఆయకట్టు పరిధిలో పొదిలి మండలాన్ని చేర్పించాలని కోరారు.అలాగే భూగర్భ జలాలు అడుగంటి ఈ ప్రాంత ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే దర్శి సాగర్ కాల్వ నుండి పొదిలి పెద్ద చెరువుకు సాగర్ జలాలు నింపి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ ఆయా సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కందులకు హామీనిచ్చారు.మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం పట్ల మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

# గిద్దలూరి ప్రశాంత్ కు దక్కిన అరుదైన గౌరవం

## అమెరికా హెచ్.ఎస్.సి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం



పొదిలి , మేజర్ న్యూస్ : పొదిలి పట్టణానికి చెందిన జర్నలిస్టు గిద్దలూరి ప్రశాంత్ కు అరుదైన గౌరవం దక్కింది.రోడ్డు ప్రమాదాలు , ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి తన అంబులెన్సు లో వేగంగా వారికి అతి తక్కువ ఖర్చు తో ,తక్కువ సమయంలో హాస్పిటల్స్ తీసుకుని వెళ్ళి ఎంతో మంది క్షతగాత్రుల ప్రాణాలు కాపాడిన గిద్దలూరి ప్రశాంత్ సేవలను గుర్తించిన అమెరికాకు చెందిన హోలీ స్పిరిట్ క్రిస్టియన్ అసోసియేషన్ (హెచ్.ఎస్.సి) యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ అవార్డును గురువారం తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ లో యూనివర్సిటీ కి చెందిన శాఖ భవనంలో జి ప్రశాంత్ కు యూనివర్సిటీ డైరెక్టర్ బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్ సత్కరించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. నేటి యువకులు ప్రశాంత్ స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో బయట తిరిగే క్రమంలో రోడ్డు ప్రమాదం లో వున్నా వారిని చుసి తనకు వచ్చే కొద్ది పాటి ఆదాయం ఏదో ఒకటి చేయాలి అనే ఆలోచన మొదలైంది అన్నారు . ఆయా కార్యక్రమాలను తన ఫ్రెండ్స్ సోషల్ మీడియాలో వైరల్ చేశారని అది గుర్తించిన హెచ్.ఎస్.సి యూనివర్సిటీ తనకు డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. డాక్టరేట్ దక్కడం సేవా కార్యక్రమాల పట్ల బాధ్యతను మరింత పెంచిందని ప్రశాంత్ అన్నారు.గౌరవ డాక్టరేట్ రావడానికి సహకరించిన యూనివర్సిటీకి, సెలక్షన్ కమిటీకి, అవార్డు అందించిన పెద్దలకు , తాను చేస్తున్న సేవ కార్యక్రమలకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులుకు డాక్టర్ గిద్దలూరి ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ గౌరవం అందుకున్న ప్రశాంత్ ను మండల నాయకులు, జర్నలిస్టులు,ప్రజలు, అభిమానులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో అరుదైన గౌరవ డాక్టరేట్లు దక్కించుకోవాలని, ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు.








# చీమకుర్తి పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ దామోదర్

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తిలో పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్ చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లోని లాకప్, రిసెప్షన్ , కంప్యూటర్ రూమ్, జి.డి.మరియు రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసులల్లో సీజ్ చేయబడిన వాహనాలన్నిటిని పరిశీలించారు. పనిచేయుచున్న పోలీస్ సిబ్బంది వివరాలను, వారి విధి నిర్వహణ పనితీరు గురించి ఆరాతీశారు. పోలీస్ స్టేషన్‌లో ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, పోలీస్ స్టేషన్ ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. ఎస్పీ వెంట చీమకుర్తి ఎస్.ఐ.క్రిష్ణయ్య, పి.యస్.ఐ.రాజ్ మోహన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో పశువుల కాపరులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అటవీ ప్రాంతమైన పుల్లల చెరువు, మండలం కవలకుంట్ల నాయుడుపాలెం పిడికిటివారిపల్లి, రాచకొండ, ఉమ్మడివరం, గంగవరం, ఎర్రగొండపాలెం మండలం గంజివారిపల్లి, జంగంవారి పల్లి, కొలుకుల వీరభద్రపురం తదితర అటవీ ప్రాంతంలోని పసు పోషకులు తమ ఆవులను పచ్చిమేత మేపుకునేందుకు త్రిపురాంతకం మండలంలోని గణపవరం మేడపై త్రిపురాంతకం గ్రామాల ఆయకట్టు ప్రాంతమైన బీడు భూముల్లో మేపుకొని తాగునీటి సౌకర్యం కలిగిన ఈ ప్రాంతానికి వచ్చామని పశువుల కాపరులైన శీను రామయ్యలు తెలిపారు. గత ఏడాది సాగర్ నీరు వరి సాగుకు నీరు సరఫరా లేకపోవడంతో సాగర్ ఆ యకట్టులోని భూములన్ని మొక్కజొన్న, మినుము, పెసర, జొన్న లాంటి పైర్లను సాగు చేశారు. దీంతో పంటలు కాపు కోసిన తర్వాత బీడు భూములుగా మారాయి. అప్పుడప్పుడు వర్షాలు తగినంతగా కురవడంతో పశువులకు మేత అనుకూలంగా ఉంది. దీంతో మెట్ట ప్రాంతం నుండి ప్రశాంతం మండలంలో తాగునీటి సౌకర్యం ఉంటుందని గేదెలు ఆవులు కలిగిన పపు యజమానులు త్రిపురాంతకం ప్రాంతానికి వచ్చి ఇక్కడే ఉండి రాత్రులు ఈ భూముల్లోనే ఆవులను



ఉంచి నిద్ర చేస్తుంటారు. వర్షాభావ పరిస్థితుల వల్ల మెట్టప్రాంత పశు యజమానులు త్రిపురాంతకం ప్రాంతానికి వచ్చి ఇక్కడే ఒక నెల అంతా నివాసం భూముల్లోనే నివాసం ఉంటారు. ఈ పరిస్థితులు అనుగుణంగా పశు యజమానులకు తౌడు పశువుల దాన వంటివి ప్రభుత్వమే సబ్సిడీపై అందజేయాలని పసు యజమానులు ప్రభుత్వానికి చేస్తున్నారు.



## ఓడిఎఫ్ ప్లస్ సర్వే త్వరగా పూర్తి చేయాలి

### ఎంపీడీవో సిహెచ్ రామచంద్రరావు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామగోపాలపురం సచివాలయ పరిధిలో ఓడిఎఫ్ ప్లస్ సర్వే కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రామచంద్రరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి ఏ విధంగా ప్రజలకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓడిఎఫ్ ప్లస్ సర్వేను త్వరగా పూర్తిచేయాలని పూర్తి చేయని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మొగుళ్ళూరు సచివాలయాన్ని ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతిరోజు సచివాలయానికి తప్పకుండా రావాలని ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు అనంతరం శానిటేషన్‌కు సంబంధించిన మెటీరియల్ పంపిణీ చేశారు. ఓడిఎఫ్ సర్వేపై సమీక్ష నిర్వహించారు ఓడిఎఫ్ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

దర్శి మేజర్ న్యూస్: విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని యూనియన్ నాయకులు కోరారు. దర్శి మండల యు.టి.ఎఫ్ శాఖ పక్షాన విద్యారంగంలో జరిగిన మార్పులను సరిదిద్ది విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని మండల విద్యాశాఖాధికారి బి.రమాదేవికి, దర్శి మండల డిప్యూటీ తహసీల్దార్ రవి శంఖర్‌కి విజ్ఞాపన పత్రాలు అందచేశారు. దర్శి మండల అధ్యక్షులు మీనిగ శ్రీను, ప్రధాన కార్యదర్శి పి.ఖాశిం, జిల్లా కార్యదర్శి డి.వెంకటరెడ్డి, టి.రాజశేఖర్, సహాధ్యక్షులు అట్లూరి రామరావు, కోశాధికారి కె.రామారావు, జిల్లా కౌన్సిలర్ టీ.చెంచయ్య, గౌరవ అధ్యక్షులు యల్లమందారెడ్డి కార్యదర్శులు ఇట్లా వెంకటేశ్వర్లు, సిహెచ్ ఆంజనేయులు, దుగ్గినేని వేంకటేశ్వర్లు, రామిరెడ్డి, దొనకొండ ప్రధాన కార్యదర్శి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీరామ్ వినోద్



కంభం, మేజర్‌న్యూస్: మంగళగిరి అంబేద్కర్ సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రకాశం జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకాశం జిల్లా కంభం గ్రామానికి చెందిన శ్రీరామ్ వినోద్‌ను నియమిస్తూ ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు శ్రీరామ్ వినోద్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం బుల్లా మాట్లాడుతూ వినోద్ గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని అనేక సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల హక్కుల పరిరక్షణకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు, న్యాయపరమైన సేవలు అందించి ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉండి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతను నిస్వార్థ నిబద్ధతతో పని చేసి ముందుకు సాగాలి అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి ఇల్లూరి జయచంద్ర బాబు, కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నిర్లక్ష్యపు నీడన విద్యుత్ శాఖ



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని రిలయన్స్ మార్ట్ ఎదురుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఎటువంటి రక్షణ కవచం లేకుండా ఉండడంతో స్థానిక ప్రజలు ఆందోళనల చెందుతున్నారు. హజరత్ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు ఎటువంటి రక్షణ కవచం లేకపోవడంతో గేదెలు ఆవులు అటుగా వెళ్లి విద్యుత్ షాక్‌కి ఎక్కడ గురి అవుతాయో అని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వాటిపై చర్యలు తీసుకొని వెంటనే కంచెను ఏర్పాటు చేయాలని అక్కడి స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: గత 18 సంవత్సరాలుగా విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న నూతలపాడు వాస్తవ్యులు సామాన్య రైతు చిమట వెంకటేశ్వర్లు మార్టూరు బొడ్డు రాయి సెంటర్ పంచాయతీ ఆఫీస్ పక్కనగల ఎంపీపీఎస్ స్కూల్ విద్యార్థులు 200 మందికి నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్లును హెడ్మాస్టర్ బి.శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన అమ్మ ఆశ్రమం అధ్యక్షుడు చందుకు వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు వెంకటేశ్వర్లుకు స్కూలు ఉపాధ్యాయులకు చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## శరవేగంగా చీమకుర్తి అన్న క్యాంటీన్ పనులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటిన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు అన్న క్యాంటిన్ పనులను పరిశీలించారు. ఆగష్టు 3వ తేదికి అన్న క్యాంటిన్ పనులు పూర్తి అవుతాయని, శివమ్ కన్‌స్ట్రక్షన్ సంస్థ రూ.5.70లతో అన్న క్యాంటిన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు కమిషనర్ ఈశ్వరరాజు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు, ఇంజనీర్ రవి, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్, కాంట్రాక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మురికి గుంటలను వెంటనే పూడ్చాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం, తిమ్మారెడ్డిపల్లి, పెదగొల్లపల్లి, హనుమంతపురం గ్రామాల్లో గురువారం మండల తాసిల్దార్ కొంగలవీటి కిషోర్ కుమార్ రెడ్డి శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం పరిశుభ్రంగా లేకపోతే తగిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పం చులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పారిశుద్ధ్యంపై దృష్టి సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు.



## వీఆర్ఏల నూతన కమిటీ ఎన్నిక

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాలలో వీఆర్ఏల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పూర్ణ కంటి యాకోబు ప్రెసిడెంట్, గంపల చిన్న గురవయ్య సెక్రెటరీ, దూదేకుల పెద్ద కాశయ్య ట్రెజరర్, ఇట్టే నారాయణ వైస్ ప్రెసిడెంట్, భూమిని నాగేశ్వరరావు అసోసియేట్ ప్రెసిడెంట్, తోకల వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ, దర్శనం పోలయ్య అడ్వైజర్, సింగా రఘు అడ్వైజర్, ఎలకపాటి రవి నెంబర్, ఉదర ప్రభుదాసు నెంబర్‌గా నూతన కమిటీని ఏర్పరచుకున్నారు. ఈ క్రమంలో కమిటీ అధ్యక్షులు పూర్ణకంటి యాకోబు మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి వీఆర్ఏల సమస్యలు ఉన్నాయని సమస్యలపై సమిష్టిగా పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వీఆర్ఏలు కలిసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.



## ఇంచార్జ్ తహసీల్దార్‌గా దాసు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండల ఇంచార్జ్ తాసిల్దార్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఎస్.ఎం. హమీద్ నెల్లూరుకు బదిలీ కాగా పెద్దారవీడు తహసీల్దార్‌గా పని చేస్తున్న కే.దాసు దోర్నాల ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తాసిల్దార్‌కి పూల మాలలతో సత్కరించారు. అలాగే పలువురు టీడీపీ నాయకులు మాజీ జంగిల్ పిచ్చయ్య, తంగిరాల చెన్నారెడ్డి ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు. ఆయనకు అభినందనలు తెలిపారు.



## టిడిపి యువనేతను పరామర్శించిన నాయకులు

పామూరు, మేజర్‌న్యూస్: యాక్సిడెంట్‌లో గాయపడి కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి యువ నేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ సభ్యులు షేక్ నాయబ్ రసూల్ ను టిడిపి మైనారిటీ సెల్ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు షేక్ రసూల్ పరామర్శించారు. గురువారం పట్టణంలోని ఇరువూరు రోడ్డులోని నాయబ్ రసూల్ నివాసానికి వెళ్లి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. టిడిపి నేతలు షేక్ సంసూర్, ఆర్ఆర్ రఫీ, షేక్ ఖాజా రంతుల్లా(పిష్), చిన్న హజరత్, పత్తు మస్తాన్, మౌబీనా మౌలాలి అసలి, కత్తర్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



## గాయంవారిపల్లెలో సబ్సిడీ జొన్నలు పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గాయం వారి పల్లి సచివాలయంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు పశుగ్రాసం విత్తనాలు జొన్నలు పంపిణీ కార్యక్రమం ఏహెచ్ఏ నాలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాయం తిరుపాల్ రెడ్డి పాడి రైతులకు ఐదు క్వింటాళ్ల జొన్నల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపాలు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా మన గ్రామాల్లో పాడి రైతులు సబ్సిడీని వినియోగిచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంది లాజరస్, తెలుగుదేశం పార్టీ నాయకులు మేకల పోలయ్య, నాగూర్, రమణారెడ్డి బాలయ్య మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వేలం ఉత్పత్తిదారుల సమావేశం

టంగుటూరు, మేజర్‌న్యూస్: రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు మా వేలం ప్లాట్‌ఫారమ్‌ని సందర్శించి, వేలం హాలులో జరిగిన వేలం ఉత్పత్తిదారుల సమావేశాన్ని నిర్వహించారు. నమోదిత సాగుదారులు మాత్రమే ఉత్పత్తి చేసే అదనపు పొగాకు అమ్మకానికి అనుమతుల గురించి తెలియజేశారు. ఆకు వేలం ఈనెల 27వ తేది శనివారం నుండి పునఃప్రారంభించబడుతుంది. ఈ జీరో పెనాల్టీ సడలింపు ప్రస్తుత పంట సీజన్‌కు మాత్రమే పరిమితం చేయబడిందని స్పష్టంగా తెలియజేయ బడింది. అలాగే పచ్చిరొట్ట పంటల ప్రయోజనాల గురించి పెంపకందారులకు మరింత అవగాహన కల్పించి, కొత్త బార్న్‌ల అనధికార నిర్మాణాన్ని ఆశ్రయించవద్దని, తదుపరి సీజన్‌కు అధిక ధరలకు భూములు, బార్న్‌లను లీజుకు తీసుకోవద్దని వారిని హెచ్చరించింది. అదనంగా, ఎరువులు, ఇతర ఇన్‌పుట్‌ల కోసం ఇండెంట్‌లను సమర్పించాలని వారికి సలహా ఇచ్చారు. చప్పట్లు కొట్టడం ద్వారా జీరో పెనాల్టీ అమలు కోసం బోర్డు ప్రయత్నాల పట్ల సాగుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పురపాలక కమిషనర్ దృష్టికి 16వ వార్డు సమస్యలు



అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని 16 వ వార్డు పరిధిలో పలు ప్రాంతాలలో పురపాలక సంఘం కమీషనర్ సత్యనారాయణ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయనకు వార్డులలో నెలకొన్న సమస్యలపై స్థానికులు వివరించారు. సీసీ డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యతోపాటు ఖాళీ ప్రదేశాలలో చిల్ల చెట్లు తొలగించాలన్నారు.భవాని సెంటర్ సమీపంలో ఉన్న రీడింగ్ రూమ్ పరిసరాలను శుభ్రపర్చాలన్నారు. విద్యుత్ స్తంభాలు వంటి పలు సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.కమీషనర్ స్పందిస్తూ ఖాళీ స్థలాల్లో పెరిగినటువంటి చిల్లచెట్ల తొలగించే విషయమై ఆ స్థల యజమానులకు నోటీసులు ఇస్తామన్నారు, అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్,స్తంభాలు వంటి సమస్యల విషయమై విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పురపాలక శాఖ అధికారులు,సిబ్బంది తో పాటు స్థానిక వార్డ్ తెదేపా ఇంచార్జి యర్రాకుల పార్వతి, రామాంజనేయులు, పార్టీ స్థానిక నాయకులు గుంజి విజయ్, తన్నీరు గోపి ,గుంజి కళ్యాణ్, మోహన్, సుబ్బారావు, అమర్, కొండమ్మ, కోటిలింగాచారీ తదితరులు ఉన్నారు.

## భైరవకోనలో భక్తుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో గురువారం పలువురు భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు సోదరి అల్లు తనుజా మిత్రబృందం పాల్గొని ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీకాలభైరవేశ్వరస్వామి శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు శ్రీ నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అర్చకులు దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భైరవకోన విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు భక్తులు అధికారులు పాల్గొన్నారు.

## కెజిబివిలో శిక్షాసప్తాహ్ కార్యక్రమం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఎపి సమగ్రశిక్ష జిల్లావిద్యాశాఖ ఆదేశాలమేరకు శిక్షా సప్తాహ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఏర్పాటు చేసిన టియల్‌యం స్టాల్స్‌ను ప్రదర్శించారు. అనంతరం ప్రత్యేక అధికారిణి రేష్మా మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యావారంగా ప్రకటించి వివిధ అంశాలపై వారం రోజులపాటు రోజువారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టుల నమూనాలు ఫోటోప్రదర్శనను సిబ్బంది పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.





## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అనుమకొండ కిషోర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. స్థానిక ప్రసాద్ థియేటర్‌లో గురువారం జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమకొండ కిషోర్ మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియా శీలక సభ్యులుగా చేరాలనుకునే వారు ఈ నెల 28వ తేది లోపు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎరిచర్ల అశోక్‌కుమార్, ప్రోగ్రాం కమిటీ మెంబర్ పాలవలస శ్రీనివాస్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుడూరి శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## పేద విద్యార్థినికి ఇస్తర్ల సుభాషిణి సాయం

చీరాల, మేజర్ న్యూస్: ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ ఎడిటర్ ఇస్తర్ల బాబురావు మరియు ఇస్తర్ల సుభాషిణి దంపతులు పేద విద్యార్థిని నగదు సాయం అందజేశారు. స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పేద విద్యార్థినికి ఇస్తర్ల సుభాషిణి నగదును బహూకరించారు. ఈ సందర్భంగా ఇస్తర్ల సుభాషిణి మాట్లాడుతూ డాక్టర్ ఇస్తర్ల బాబురావు పేద విద్యార్థిని అయిన బోగిరెడ్డి సంయుక్తకు ఇంటర్ మీడియట్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థిని సంయుక్త ఇంటర్‌లో 980 మార్కులు సాధించి, ఐఐటి పాట్నా ఇంజనీరింగ్ కళాశాలలో సీటు సాధించడం ఆమెకు విద్య పట్ల ఉన్న మక్కువ అర్థమై తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ భానుకుమారి, లలిత, నళిని తదితర క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరుపాడు గ్రామ పంచా యతీలో గ్రామ సర్పంచ్ మందా శ్యాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి గ్రామంలో దోమలు వ్యాప్తి చెందకుండా దోమల నివా రణ కోసం పంచాయతీ సిబ్బంది చేత గ్రామం మొత్తం ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పొడి చెత్త తడి చెత్త వేరుగా చేయాలి వారి ఇంటి వద్ద నిల్వ ఉన్న నీటి నీటిని శుభ్రపరచుకోవాలని తద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చు అని వారన్నారు.

## బాలిక అత్యాచార నిందితుడి అరెస్టు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఇత్తడి విజయ్‌ను అరెస్టు చేసినట్లు కనిగిరి డిఎస్పి ఆర్.రామరాజు విలేకరులకు తెలిపారు. స్థానిక టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ టంగుటూరు వాణి నగర్ చెందిన ఇత్తడి విజయ్ భార్య చనిపోవడంతో ఒంటరిగా ఉండేవారు అన్నారు. ఈ క్రమంలో విజయ్ ఇంటి మీదగా హై స్కూల్లో చదువుకునే మైనర్ బాలిక విజయ్ ఇంటిలోనికి వచ్చి టీవీ చూస్తూ ఉండేదని తెలిపారు. అలాంటి సందర్భంలో మైనర్ బాలికను తాకుతూ ఆ బాలికను లోపరుచుకొని పలుమార్లు అత్యాచారం జరిపినట్లు తెలిపారు. ఈనెల 22వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో విజయ్ మీద బాధితరాలు తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి రామరాజు పర్యవేక్షణలో లోతైన దర్యాప్తు చేసి ముద్దాయిను గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో టంగుటూరులోని నార్త్ బైపాస్ జాతీయ రహదారి వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసును అత్యంత పగడ్బందీగా చేధించినందుకు డీఎస్పీ




రామరాజును, సింగరాయకొండ దాచేపల్లి రంగనాద్‌ను, టంగుటూరి ఎస్సై పున్నారావు జిల్లా ఎస్పీ దామోదర్ అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, స్థానిక ఎస్సై పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత ప్రకాశం బిజేపి లక్ష్యం

**రాష్ట్ర కమిటి కృషితోనే వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం**

**జిల్లా సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తాం**

**మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం**

**దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, కనిగిరిలోని నిమ్జ్ పనులు వేగవంతం**

**మీడియాతో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వికసిత ప్రకాశం జిల్లా లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. ఒంగోలులోని హెూటల్ సరోవర్‌లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయుల అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన పలు విషయాలు మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గతంలో ఎన్నడు లేని విధంగా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాలో చేర్పించడంలో బిజెపి రాష్ట్ర కమిటీ పూర్తి స్థాయిలో సఫలం అయింది అన్నారు. వికసిత ప్రకాశం జిల్లాతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది అన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు బాధ్యతాయుతంగా జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు రాబట్టుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. తమ వద్ద ఉన్న సమాచారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోయి జిల్లా తో పాటుగా రాష్ట్ర అభివృద్ధి డబుల్ ఇంజన్ రైలుస్థాయిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. జిల్లాలో నిలిచిపోయిన దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, కనిగిరి నిమ్జ్‌తో పాటుగా ఒంగోలుకు ప్రతి రోజు తాగునీరు అందించే దిశగా అమృత్ 3 నిధులు రాబట్టుకునేందుకు ఇదే సరి అయిన సమయం అన్నారు. జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయటం ద్వారా దొరకొండ ఇండస్ట్రియల్ క్యారీడారుకు, కనిగిరి నిమ్జ్‌కు నీరు అందించడమే కాకుండా, భూగర్భ జలాలు పెంపుకు ఎంతో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా రానున్న కాలంలో ప్రధానమంత్రి నివేశిత యోజన పథకంలో భాగంగా జిల్లాలో పేదలకు మరిన్ని గృహాలు ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. మరో ఐదు సంవత్సరాలు పాటు ప్రతి ఇంటికి 5 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. పశ్చిమ ప్రకాశం అభివృద్ధిలో భాగంగా మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటుకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. తూర్పు ప్రకాశం జిల్లాలో అద్దంకి, కందుకూరు నియోజకవర్గం కలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోతామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్‌గా అభివర్ణించారు. రాష్ట్రంలో రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగవంతం అవుతాయని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి, బాపట్ల జిల్లా ఇంచార్జ్ కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సత్యనారాయణ, పేముల మోజేష్ పాల్గొన్నారు.

## హెల్త్ అసిస్టెంట్ల నియామకాల్లో అవకతవకలపై ఆర్డీ విచారణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో హెల్త్ అసిస్టెంట్ల నియమాకాల్లో జరిగిన అవకతవకలపై గుంటూరు జోనల్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి విచారణ చేపట్టారు. గురువారం ఒంగోలులోని వైద్యశాఖ కార్యాలయానికి ఆర్‌డి విచ్చేశారు. ప్రకాశం జిల్లాలో రెండు వేల రెండు నుండి వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన హెల్త్ అసిస్టెంట్ నియామకాలలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టారు. హెల్త్ అసిస్టెంట్ల వారి నియామకాలకు సంబంధించిన ధృవ పత్రాలతో హాజరైయ్యారు. ఆర్డీతో పాటు డిప్యూటీ డైరక్టర్ శ్రీనివాసుల రెడ్డి, వారి కార్యాలబృందం నియామక పత్రములను పరిశీలించి హెల్త్ అసిస్టెంట్స్ నుండి డిక్లరేషన్ పత్రములు తీసుకొని తదుపరి చర్యలకొరకుపై అధికారులకు నివేదికను సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పద్మజ, డాక్టర్ వాణిశ్రీ, పరిపాలన అధికారి గీతాంజలి, సూపరిండెంట్ రాజేష్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ నాంచారమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొత్తపట్నం రెడ్డిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ నాంచారమ్మ తల్లికి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం పగలు సింహ వాహనోత్సవం, రాత్రికి కామధేనుపై ఊరేగింపుతో పాటు పులి బిడ్డలు అనే సాంఘిక నాటక ప్రదర్శన జరిగింది. భారీ మందు చెట్లు కాల్చబడ్డాయి. 26న పగలు గజవ్యాలి వాహనోత్సవం రాత్రికి చిన్న ఏనుగు వాహనోత్సవం, మూడు భారీవిద్యుత్ ప్రభలు వద్ద ఒంగోలు, నరసరావుపేట, ఒంగోలు వారిచే మూడు ఈవెంట్స్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. 27న పగలు గుర్రం, రాత్రికి పెద్ద ఏనుగు వాహనోత్సవం, రేణుక యుద్ధం జరుగుతుంది. ఒంగోలు వారిచే చింతామణి నాటకం, మాధవ్ శివ ఈవెంట్స్ నిర్వహిస్తారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు నెల్లూరు జిల్లా పొన్నపూడి వారి మధ్య 200 చెట్లతో బాణసంచా పోటీలు నిర్వహిస్తారని పోటీల్లో గెలుపొందిన వారికి 50,000నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 28న ఆదివారం పొంగళ్ళు, పసుపు బండ్లు, శిరిమానోత్సవం, తేజు ఆర్ట్ క్రియేషన్స్ వారిచే స్నేహం కోసం సాంఘిక నాటక ప్రదర్శన జరుగుతుందన్నారు.



# తాడిపర్తి చంద్రశేఖర్ ఇంటిని ముట్టడిస్తాం

**అన్నా క్యాంటీన్లపై చేసిన విమర్శలను వెనక్కితీసుకో**

**పేదవాని ఆకలి తీర్చేడమే అన్నా క్యాంటీన్ల లక్ష్యం**

**మీడియాతో తెలుగు యువత హెచ్చరిక**



ఒంగోలు, మేజర్‌న్యూస్: అన్నా క్యాంటీన్లపై చేసిన విమర్శలను వెనక్కి తీసుకో, లేదంటే మీ ఇంటిని ముట్టడిస్తామని యర్రగొండపాలెం ఎమ్మెల్యే టి.చంద్రశేఖర్‌కు తెలుగు యువత హెచ్చరించింది. గురువారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు శ్రీనివాస్ మాట్లాడారు. పేదవాని ఆకలి తీర్చేడమే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఆలాంటి క్యాంటీన్లపై యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ విమర్శలు చేయడం సరికాదన్నారు. బిక్షగాళ్లకు వేసినట్లు అన్నా క్యాంటీన్లలో రూ 5లకే అన్నం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అన్నీ రంగాల్లో పేదలు ఆకలితో అలమటించిన రోజులు ఎన్నో ఉన్నాయన్నాయన్నారు. అలాంటి రోజులు మళ్లీ రాకూడదనే అన్నా క్యాంటీన్లు పున: ప్రారంభానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అన్నా క్యాంటీన్లపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోండి, లేదంటే మీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు రమేష్, దయానందం, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## అన్న క్యాంటీన్ పునరుద్ధరణ పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్: అన్నా క్యాంటీన్ లు ఆగస్టు 15 నుంచి తెరిచేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి చెప్పారు. అన్నా క్యాంటీన్ ఏర్పాట్లను జిల్లాకలెక్టర్ గురువారం పరిశీలించారు. గత అనుభవాలపై స్థానిక ప్రజల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేదల ఆకలిని తీర్చే బృహత్తరమైన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పడగానే రాష్ట్ర ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసే సమయంలో అన్నా క్యాంటీన్ లు పునరుద్ధరిస్తామని ప్రకటించారన్నారు. తక్షణమే అమలు పరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటుంన్నారన్నారు. ఆకలితో అలమటించిపోయే నిరు పేదలకు కేవలం ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టాలని ఉద్దేశించారన్నారు. జిల్లాలోని బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి పట్టణ ప్రాంతాలలో అన్నా క్యాంటీన్‌లు పునరుద్ధరించనున్నట్లు వివరించారు. ఆగస్టు రెండో తేదీ నాటికి నిర్మాణ పనులన్నీ పూర్తిచేసి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు. స్వాతంత్ర దినోత్సవం నుండి ఐదు రూపాయలకే భోజనం ఇచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బాపట్ల పట్టణంలోనే గతంలో సుమారు 500 మంది భోజనం చేసేవారని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ సహకారంతో మరింత మందికి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, మున్సిపల్ కమిషనర్, నిర్మల్ కుమార్, డి శ్రీనివాస్, బాపట్ల నియోజవర్గ తెదేపా పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలి



కొత్తపట్నం,మేజర్‌న్యూస్: భిన్నత్వంలో ఏకత్వమే ప్రధాన లక్ష్యంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు అందించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి అన్నారు. గురువారం సాంస్కృతిక దినోత్సవం పురస్కరించుకొని జాతీయ విద్యా విధానాన్ని దేశవ్యాప్తంగా ఆచరించడం మొదలై ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శిక్షా సప్తాహ,విద్యా వారోత్సవాలలో నాల్గవ రోజు ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విద్యలో ,కళా విద్యని ,సాంస్కృతిక విద్యని అంతర్భాగం చేయాలని జాతీయ విద్యా విధానం 2020 చెబుతోందన్నారు.ఫ్యాన్సీ డ్రెస్, నృత్యాలు, ప్రముఖ దేశభక్తుల నాయకుల మోనో యాక్షన్‌ని, వారు ఇచ్చిన నినాదాలని, సంగీత సాహిత్య కళాకారుల ఫోటోల ప్రదర్శన, మన భారతదేశంలో ఎన్ని భాషలు ఉన్నాయో వాటిని ప్రతిబింబించేలా ప్రదర్శన పాటలు ఏర్పాటు చేశారు. విద్యార్థిని విద్యార్థులచే దేశభక్తి గీతాలు పాటించారు. పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న హరిబాబు రికార్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు ఇరువురు కలిసి తల్లికి వందనం అనే లెగు నాటికను ప్రదర్శించి అందరిచే ఆకర్షింపబడ్డారు. ఈనాటికల్లో తల్లి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కనగాల మధుసూదన్ ప్రసాద్ కి భారీ అభినందన సభ




కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు వినాయక టెంపుల్ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు 400 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా కొల్లూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూదనప్రసాద్ కి సన్మాన వేడుక నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు 400 కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొన్న 60 మంది సభ్యులకి సన్మానం నిర్వహించి మేమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 2019లో ఓడిపోయిన దగ్గరనుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీ కోసం కష్టపడి పార్టీనీ 2024 ఎన్నికల్లో కొల్లూరు మండలం లో అత్యధిక మెజార్టీతో గెలిపించినరథసారధిగా అభివర్ణించారు. యువకుడు పార్టీ కోసం బలంగా నిలబడే వ్యక్తి మంచి మనసున్న నాయకుడు రథసారద్యంలో నడవటానికి మేమంతా సిద్ధమన్నారు.కనగాల మధుసూదన్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని లేకుండా చేశారు పోలవరం పూర్తి చేయలేదు ఇలా ప్రజలకు పనికొచ్చే పని ఏది చేయకుండా రాష్ట్ర అభివృద్ధిని నిర్వీర్యం చేశారన్నారు ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టడం ఇలా ఎన్నో ప్రజల్ని ఇబ్బందులకు గురి చేశారు అన్నారు. ఇవన్నీ చూసి ఆ వెంకటేశ్వర స్వామిని ఈ ప్రభుత్వం పోయి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వస్తే పాదయాత్ర నా తిరుమల వస్తానని మొక్కుకున్నానన్నారు దేవుడు కరుణించి చంద్రన్న ప్రభుత్వం వచ్చింది అన్నారు. తెలుగుదేశం జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మొక్కు బడి చెల్లించుకోవడానికి కొల్లూరు నుంచి తిరుమల తిరుపతి 15 రోజులు పాదయాత్ర చేసామన్నారు ఈ పాదయాత్రలో 60 మంది సభ్యులు పాల్గొన్నారు ప్రతిరోజు సంఘీభావం తెలపటానికి 50 మంది రోజు వచ్చి నడిచారు అలానే ప్రతి గ్రామానికి వెళ్లిన దగ్గర స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా నాయకులతో పాటు గ్రామస్తులు కూడా ఆప్యాయంగా సంఘీభావం తెలిపారు అన్నారుఈ యాత్ర విజయవంతంగా తిరిగి వచ్చినందుకు లోకల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సన్మాన సభ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనేని మురళీ కృష్ణ, ధోనేపూడి బుజ్జి, ధూళిపూడి కృష్ణ, పోతారు లంక కోటేశ్వరరావు, కోసూరు అప్ప య్య, రాఘవరావు, చిట్టినేని ప్రసాద్, పాల్గొన్నారు.

## చలికొండ కృష్ణ దేవికి నివాళులర్పించిన మాజీ సైనిక సంక్షేమ సంఘం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్ : బాపట్ల మండలం నంది రాజు తోట గ్రామానికి చెందిన మాజీ సైనికుడు చలికొండ వెంకట కృష్ణా రావు సతీమణి కృష్ణా దేవి పెద్ద ఖర్మలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, డి వెంకటేశ్వర్లు, రుకుమదర రావు, నాగేశ్వర రావు, బక్కా రామకృష్ణా రెడ్డి, కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, పి రాధా కృష్ణ మూర్తి, పోతురాజు, బసివి రెడ్డి, లుక్కా మదన్ మోహన్ రావు, ఆడే కిషోర్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయలో ప్రవేశ పరీక్షలో రాణించిన తర్లుపాడు విద్యార్థి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కొలగట్ల లోకేష్ రెడ్డి తండ్రి కొలగట్ల రామకృష్ణారెడ్డి అనే విద్యార్థి తొమ్మిదవ తరగతి ప్రవేశ పరీక్షలలో రాణించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ ఉపాధ్యాయులు గోసు శ్రీనివాసులు, చల్లా నాయుడు, ఆనంద్ విద్యార్థులు పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపారు.

## తహశీల్దార్‌కు ఘన సన్మానం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు తహసీల్దార్ జె.మధు బాబుని సిబ్బంది ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ మధు బాబు ఎన్నికలలో బదిలీలో భాగంగా పల్నాడు జిల్లా నూజెండ్ల నుండి ముండ్లమూరుకు బదిలీ అయ్యారు. ఎన్నికల విధులు పూర్తి అవటంతో తమ జిల్లాకు బదిలీ అయ్యారు. తహసీల్దార్‌ను డిప్యూటీ తహసీల్దార్‌లు పుల్లారెడ్డి, అద్దంకి స్రవంతి, కార్యాలయం సిబ్బంది, వి.ఆర్.ఓలు, సచివాలయం సర్వేయర్‌లు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఛందోలు గ్రామంలోని నేడు ఊర చెరువు వేలం కు రంగం సిద్ధం

- గతంలో ఇంత వరకు బహిర్గతం కానీ వేలం ప్రకటన
- నూతన ప్రభుత్వం లో వెలుగులోకి వచ్చిన చెరువు వేలం

పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: ఛందోలు గ్రామంలో సుమారు ఆరుఎకరాలు గా ఉంది. అయితే ఇది గత పాలనలో ఎవ్వరికీ తెలియకుండా కారు చవకగా తీసుకున్నారు. పాలకులు మారటం తో నేడు అనగా26 వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నారు. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం తో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేలం పాట కాల పరిమితిఆగస్టు-24-2024వతేది నుండి జులై-31-2025 ఉంటుంది అని తెలియజేసారు.

## సహృదయ ఫౌండేషన్ వారికి హృదయపూర్వక అభినందనలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని తురకపాలెం గ్రామంలోసహృదయ ఫౌండేషన్ (యూఎస్ఏ) వారు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వాగోలు కోటేశ్వరావు కుటుంబానికి సుమారు పదివేల రూపాయలు విలువ చేసే చేసేనిత్యవసర సరుకులను కొల్లూరు ఎండిఓ లక్ష్మీ కుమారి, గ్రామ సర్పంచ్ టి. కృష్ణమోహన్ మరియు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు అందరి సమక్షంలోఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండిఓ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు ,రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వాగోలు కోటేశ్వరావు కుటుంబానికి పదివేల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులు సహృదయ ఫౌండేషన్ వారు తెలియజేశారు. అదేవిధంగా యూఎస్ఏ లో ఉద్యోగం చేసుకుంటూ తెలుగువారికి ఏ కష్టం ఉన్న సహృదయ ఫౌండేషన్ వారు సహకార అందిస్తూ ఈ ప్రాంతం లో ఉన్న పేదలకు చేయూతనిస్తున్నారు. అదేవిధంగా కరోనా సమయంలో కూడా వైద్యం,ముందుల పంపిణీ కూడా ఈ ప్రాంత వాసులకు అందించడానికి తోడ్పడ్డారు. ఈ విధంగా తెలుగు పేద ప్రజలకు సహకరిస్తున్న సహృదయ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి ప్రభు, సిపిఎం పార్టీ కొల్లూరు మండలం నాయకులు వి వెంకట్రామయ్య బి సుబ్బారావు, గ్రామ పెద్దలు వి శ్రీనివాసరావు, సూబ్బారావు ,కోటేశ్వరావు, రమేష్, బాధ్యత కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు కేటాయింపులపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి



ప్రొఫెసర్ విశ్వనాథం

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నిధులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ విశ్వనాథం పేర్కొన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన విశ్లేషించారు. గురువారం ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం మేరకు నిధులు సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు.అందులో భాగంగా ఈ బడ్జెట్లో రూ 15 వేల కోట్లు రాజధాని నిర్మాణం కోసం వరల్డ్ బ్యాంకు ద్వారా అందిస్తామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఆ రుణాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టత ఇవ్వాలన్నారు.ఇప్పటికే అప్పులతో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అదనంగా రుణ సదుపాయం కల్పిస్తే ప్రయోజనం ఉండదని,ఆరుణం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ఆయన సూచించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ 48 లక్షల 20 వేల 512 లక్షల కోట్ల బడ్జెట్లో ప్రభుత్వ రాబడి నామమాత్రంగా చూపించారన్నారు. అదేవిధంగా వ్యవసాయ రంగానికి తగిన రీతిలో నిధులు కేటాయించక పోవడం సముచితం కాదన్నారు. విద్యారంగానికి గత బడ్జెట్లో కంటే రూ 900 కోట్లు కోత విధించారన్నారు.ప్రాధాన్యతా రంగాలను ప్రక్కన బెట్టి ఊరట కలిగించే విధంగా ప్రస్తుత బడ్జెట్ ఉందని పేర్కొన్నారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన చట్టానికి లోబడి నిధులు కేటాయింపు జరగాలని, అమరా వతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు సంబంధించి గత ప్రభుత్వ ఒప్పందాలను పక్కనపెట్టి పూర్తిస్థాయిలో ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో నిధులు సమకూర్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రొఫెసర్ విశ్వనాథం కోరారు.

## బీజేపీ కార్గిల్ దివస్ ముందస్తు వేడుకలు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో కార్గిల్ యుద్ధంలో ఘన విజయం సాధించిన సందర్భంగా కార్గిల్ దివస్ విజయోత్సవ ముందస్తు వేడుకల ను మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీ యజెండాను పట్టుకుని స్థానిక బస్టాండు కూడలివద్ద కార్గిల్ దివస్ విజయోత్సవ ప్రదర్శన తెలుగు దేశం జనసేన బిజెపి నాయకులు స్థానికులతో నిర్వహిం చా రు. ఈ సందర్భంగా కనిగిరి నియోజక వర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య పలువురు మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో జమ్మూకాశ్మీర్ లడఖ్ ప్రాంతంలో పాకిస్థాన్ బలగాలను తరిమి కొట్టి ఘనవిజయం సాధించిన జూలై 26వ తేదీని కార్గిల్ విజయోత్సవ దివస్‌గా జరుపుకుంటారని అందులో భాగం గా ముందస్తుగా కార్గిల్ విజయ దివస్ జరుపుకుంటున్నట్లు కార్గిల్ విజయాన్ని పురస్కరించుకుని ప్రతిఒక్కరు దేశసమగ్రతకు రక్షణకు కృషిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆర్మీ ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇండ్ల వెంకటసత్యం, జానపాటి రాజా, రేనాటి వెంకటేశ్వర్లు, కసీదు నారాయణ, గుడిపాటి రామారావు, యస్.సాయి, తోట బాబు, రేనాటి నారాయణ, సుబ్బయ్య, పలువురు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం కొమరోలు మండలం అలసందలపల్లె గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త భూషణం అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు గురువారం నంద్యాల పట్టణంలోని వారి నివాస గృహానికి వెళ్ళి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి,వైద్య చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు.

## స్పందన లేని పురపాలక దుకాణాల వేలం పాట

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన ఇంధిరా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు నందు షాపు నెం.13, రాజీవ్ గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు నందు షాపు నెం.4,11,14, 17 షాపులకు యన్.టి.ఆర్.కూరగా యల మార్కెట్ లోపలి స్టాల్స్ 1 నుండి 76 వరకు రోజువారి అద్దెలు వసూలు చేసుకొనుట లేదా స్టాల్స్ వ్యక్తిగతముగా మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చు నిమిత్తం ది. 25.07.2024 వ తేదీన పురపాలక సంఘ కార్యాల యము నందు బహిరంగ వేలం పాట కు ఆహ్వానించారు కానీ పాటదారులు ఎవరూ కూడా హాజరు కాలేదు ఈ విషయంపై కమిషనర్ తో చర్చించి తదుపరి తేది ప్రకటిస్తామని ఆర్వో తెలిపారు.

## నిచ్చితార్థ వేడుకలో అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణానికి ఏ వన్ గ్లోబల్ కళాశాల అధినేత, మాజీ ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ నాయకులు మీర్జా షంషీ ర్ అలీ బేగ్ కుమారుని నిశ్చితార్థ వేడు కల్లో మార్కాపురం వైఎస్సార్‌సీపీ ఇం చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా రాయ చోటిలోని అజయ్ కన్వెన్షన్ హాలులో జరిగిన నిచ్చితార్థ వేడుకల్లో అన్నా రాం బాబు పాల్గొని కాబోయే నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో మార్కాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.